ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -33 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 15 మే 2025

## ముందుగానే సిలిండర్ల
# నగదు జమ

### టిడిపి పోలిట్ బ్యూరో కీలక నిర్ణయం



**మూడుసార్లు ఒకే పదవిలో ఉన్నవారికి ఉద్వాసన**

**ఆరేళ్లుగా ఉన్న పార్టీ మండల అధ్యక్షుల మార్పు**

**లోకేశ్ ప్రతిపాదనలకు పార్టీలో ఆమోద ముద్ర**

**అమరులైన వారికి సంఘీభావంగా 16, 17, 18ల్లో తిరంగా ర్యాలీలు**

అమరావతి,**మే 14 రిపబ్లిక్ న్యూస్ :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం సాయంత్రం అమరావతిలో జరిగిన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీకి చెందిన ఒకే పదవిలో మూడుసార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ ప్రతిపాదనకు తెలుగుదేశం పొలిట్ బ్యూరో ఓకే చెప్పింది. మూడు పర్యాయాలు ఆరు ఏళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర పదవి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.నెలకో సంక్షేమ పథకం అమలు చేసేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో కీలక నిర్ణయం చేసింది. మే 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు కడపలో మహానాడు నిర్వహణకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఈ నెల 27న చంద్రబాబు నామినేషన్ దాఖలు చేయనున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావం గా 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహుచాలని పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి అన్ని నియోజకవర్గాల్లో మిగతాది 2లో...



# నూతన సీజేఐగా జస్టిస్ గవాయ్ ప్రమాణం

### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ**

న్యూఢిల్లీ, **మే 14 రిపబ్లిక్ న్యూస్ :** భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. మిగతాది 2లో...

# ఆధార్ తరహాలో పశువులకు గోధార్

### తిరుపతి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సూచన




## సిట్ విచారణకు హాజరైన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి

**ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ దర్యాప్తు ముమ్మరం**

**సుప్రీంకోర్టు ఆదేశాలతో సిట్ ముందుకు**



అమరావతి,**మే 14 రిపబ్లిక్ న్యూస్ :**
ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్నట్లుగా భావిస్తున్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి బుధవారం నాడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. వీరిద్దరూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, తమ న్యాయవాది మన్మథరావుతో కలిసి సిట్ అధికారుల ముందుకొచ్చారు.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) మరియు జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అత్యంత కీలకంగా వ్యవహరించారని ఆరోపణలున్నాయి. వీరి ప్రమేయం లేకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఉన్నతాధికారులను కలవడం కష్టసాధ్యంగా ఉండేదని, నియోజకవర్గాల్లో పనులు జరగాలంటే వీరి ఆమోదం తప్పనిసరి ప్రచారం జరిగింది.ఈ మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అరెస్ట్ అనంతరం సిట్ అధికారులు దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు. మిగతాది 2లో...



## అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

**దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు - రూ. 22వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం**

**16న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్**

## వైసీపీకి మరో భారీ షాక్..

**వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు**

**అవినీతి ఆరోపణల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు**



అమరావతి,**మే 14 రిపబ్లిక్ న్యూస్ :**
ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. మిగతాది 2లో...

## సింధూ జలాలపై
# కాళ్ల బేరానికి పాకిస్థాన్!

**భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ**

**సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్**

**జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన**



న్యూఢిల్లీ, **మే 14 రిపబ్లిక్ న్యూస్ :**
సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది.సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, మిగతా 2లో.

# వరంగల్‌లో అందాల అతివల సందడి

**సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు**

**వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన**

వరంగల్,**మే 14 రిపబ్లిక్ న్యూస్ :** మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ మిగతా 2లో.



# అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

## దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు - రూ. 22వేల కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం

## 16న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్

అనంతపురం, **మే 14 రిపబ్లిక్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై



మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు.

పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

# ముందుగానే సిలిండర్ల నగదు జమ

(మొదటి పేజి తరువాయి)
తిరంగా ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. పార్టీ సభ్యత్వం ఉండి చనిపోయిన వారి కుటుంబాలకు భీమా త్వరగా అందేలా చర్యలకు నిర్ణయం చేశారు. మహానాడు లోగా పార్టీ సంస్థాగత ఎన్నికలు, కమిటీ-లు పూర్తి చేయాలని నిర్ణయించారు. దాదాపు మూడు గంటలపాటు- సాగిన పొలిట్ బ్యూరో సమావేశంలో 12అంశాలపై చర్చించారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ అమరులకు సంతాపం తెలిపింది. టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశ నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఇటీవల చనిపోయిన పార్టీ నేతలు శ్రేణులకు పొలిట్ బ్యూరో నివాళులర్పించింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలకు పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసింది. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపింది. కడపలో తొలిసారి నిర్వహించే మహానాడుకు ఎంతో ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర



అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. తక్కువ సమయమే ఉన్నా ఎవరికీ ఏ లోటూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు చెప్పారు. శతాబ్దాల రాయలసీమ సమస్యల పరిష్కారానికి మహానాడు వేదిక కానుందన్నారు. కడప గడ్డపై యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలుకు మహానాడు నాంది పలకనుంది. లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీతో మహానాడు నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరిం చాలని నిర్ణయించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారంభించాలని నిర్ణయించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయించారు.

# వైసీపీని వీడిన కొద్ది గంటల్లోనే బీజేపీలో చేరిన జకియా ఖానం

**ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి దెబ్బమీద దెబ్బ**

**పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి జకియా ఖానం రాజీనామా**

**ఇప్పుడు కమలం పార్టీలో చేరిన వైనం**

**మే 14 రిపబ్లిక్ న్యూస్ :**
ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి తాజాగా మరో షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత, శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన జకియా ఖానం తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె తన రాజీనామా లేఖను వ్యక్తిగత




సిబ్బంది ద్వారా శాసనమండలి కార్యాలయానికి పంపించారు.అయితే, వైసీపీకి రాజీనామా చేసిన కొద్ది గంటల్లోనే ఆమె కమలం పార్టీలో చేరడం గమనార్హం. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జకియా ఖానం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అందరికీ సమాన హక్కులు అమలు చేస్తున్నారని తెలిపారు. ముస్లిం మహిళలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియా ఖానం 2020 జులైలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా నామినేట్ అయ్యారు. అనంతరం ఆమె శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా కూడా ఎన్నికయ్యారు. కొంతకాలంగా వైసీపీ అధిష్ఠానం పట్ల అసంతృప్తితో ఉన్న జకియా ఖానం తాజాగా తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామాతో వైసీపీని వీడిన ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరింది.

## లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా బాలశౌరి

న్యూఢిల్లీ,**మే 14 రిపబ్లిక్ న్యూస్ :** జనసేన ఎంపీకీ లోక్‌సభలో కీలక పోస్టు దక్కింది.. లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా జనసేన పార్టీకి చెందిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ఎంపికయ్యారు.. అయితే, బాలశౌరికి ఈ పోస్టు కొత్త కాదు.. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఆయన పనిచేశారు.. చైర్మన్ తో పాటు- 15 సభ్యులతో కమిటీ- ఏర్పాటు- చేసింది ప్రభుత్వం.. ఈ కమిటీలో కార్తీ చిదంబరం, మాజీ మంత్రి ఏ.రాజా, బెంగాల్ నుంచి మొహిత్రి మొవ్వా, ఎన్‌కే ప్రేమచంద్, తెలంగాణ నుంచి బీజేపీ తరఫున రఘునందన రావు తదితరులు ఉన్నారు.. మరోవైపు..



ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో లోకసభలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపీ బాలశౌరి కూడా ఉన్నారు. ఇప్పుడు ఆయనకు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ- చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు అప్పగించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఇక, లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ- చైర్మన్‌గా మరోసారి తనకు అవకాశం కల్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జనసేన అధ్యక్షులు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఎంపీ బాలశౌరి.. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్ట్ పెట్టారు..

## యూపీఎస్సీ ఛైర్మన్‌గా అజయ్ కుమార్

**ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

న్యూఢిల్లీ, **మే 14 రిపబ్లిక్ న్యూస్ :**
యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్‌గా రక్షణ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్‌ను కేంద్రం నియమించింది. ఏప్రిల్ 29న ప్రీతి సుదన్ పదవీకాలం ముగిసిన తర్వాత యూపీఎస్సీ ఛైర్మన్ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో తాజాగా అజయ్ కుమార్‌ను యూపీఎస్సీ ఛైర్మన్‌గా నియమిస్తూ కేంద్ర సిబ్బంది



మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన నియామకాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.1985 నాటి ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అజయ్ కుమార్‌ది కేరళ క్యాడర్. 2019 ఆగస్టు 23 నుంచి 2022 అక్టోబర్ 31 వరకు రక్షణశాఖ కార్యదర్శిగా పనిచేశారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌తో పాటు ఇతర పరీక్షలను యూపీఎస్సీ నిర్వహించే విషయం తెలిసిందే. యూపీఎస్సీకి ఓ ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో ఇద్దరు సభ్యుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇక, యూపీఎస్సీ ఛైర్మన్‌ను ఆరేళ్ల కోసం అపాయింట్ చేస్తారు. లేదా ఆ వ్యక్తి వయసు 65 ఏళు దాటకుండా ఉండాలి.

# ఆధార్ తరహాలో పశువులకు గోధార్

(మొదటి పేజి తరువాయి)
ఆధార్ తరహాలో పశువులకు గోధార్‌పై కసరత్తు చెయ్యాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ కాంక్లేవ్‌లో స్టార్టప్ ప్రతినిధులు వివిధ అంశాలను సీఎంకు వివరించారు. బుధవారం ఉదయం విజయవాడలో స్టార్టప్ కంపెనీలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. మనుషులకు ఆధార్ లాగా పశువులకు గోదార్‌ను తెస్తున్నట్టు స్టార్టప్ కంపెనీలు సీఎం చంద్రబాబుకు ప్రజెంటేషన్ ఇచ్చాయి. దీనిపై ఆసక్తి చూపిన చంద్రబాబు.. తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. తిరుపతి జిల్లాలోని అన్ని పశు వులకు గోదార్ అనుసంధానం చేయాలన్నారు. కోళ్లకు వచ్చే వ్యాధులను గుర్తించటం, వాటి ఆరోగ్య విషయాలు తెలుపటంపై ప్రత్యేక యాప్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు స్టార్టప్ కంపెనీలకు కోరారు. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు- భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటు-లో ఉంది. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికం. నా ఆలోచన ఒకటే. మనం బాగుంటేనే చాలదు.. తిరిగి సమాజానికి ఇవ్వాలని చంద్రబాబు అన్నారు.

## సిట్ విచారణకు హాజరైన ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి

(మొదటి పేజి తరువాయి)
ఈ కేసులో ఇప్పటికే సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణుక్య, దిలీప్‌లతో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం నాడు ఈ కేసుతో సంబంధమున్న గోవిందప్ప బాలాజీని కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. గోవిందప్ప బాలాజీ కోర్టు విచారణ కొనసాగుతున్న తరుణంలోనే, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి అనూహ్యంగా సిట్ కార్యాలయానికి చేరుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.వీరిద్దరినీ అరెస్ట్ చేసేందుకు సిట్ అధికారులు గత కొన్ని రోజులుగా గాలిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, వారు తమ పలుకుబడిని ఉపయోగించి దర్యాప్తు అధికారులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారనే ప్రచారం జరిగింది. ఈ క్రమంలోనే, వారు సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, మే 16వ తేదీ వరకు వారిపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు సూచిస్తూనే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే వారు నేడు విచారణకు హాజరయ్యారు.న్యాయవాది సమక్షంలో వీరిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా మద్యం పాలసీ రూపకల్పన ఎలా జరిగింది, ఎవరి ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ మొత్తం నడిచింది, కీలక నిర్ణయాలు ఎక్కడి నుంచి వెలువడ్డాయి వంటి అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్టు సమాచారం.ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సిట్ అధికారులకు ఎలాంటి సమాచారం అందిస్తారనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తి రేపుతోంది. వీరిద్దరూ ఇచ్చే వాంగ్మూలం ఆధారంగా ఈ కేసులో మరికొంతమందిని కూడా విచారించే అవకాశాలున్నాయిద

## వైసీపీకి మరో భారీ షాక్..

(మొదటి పేజి తరువాయి)
అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్...

(మొదటి పేజి తరువాయి)
ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.ద

## సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!

(మొదటి పేజి తరువాయి)
భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది.

అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

## వరంగల్‌లో అందాల అతివల సందడి

(మొదటి పేజి తరువాయి)
ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# కర్నూలు వడ్డెర్ల సదస్సులో పాల్గొనండి

## జాతీయ వడ్డెర సంఘం నాయకులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పిలుపు

**పాములపాడు , మే 14 రిపబ్లిక్ న్యూస్ :**
ఈనెల 18వ తేదీన కర్నూలులో రాయలసీమ ఒడియా రాజుల ప్రతినిధుల సమావేశం జరుగుతున్నదని అందులో వడ్డెర్లందరూ పాల్గొనాలని జాతీయ వడ్డెర సంఘం నాయకులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు పిలుపునిచ్చారు.
వడ్డెర సంఘ నాయకులకు హృదయపూర్వక ఆహ్వానం రాయలసీమ సూర్యవంశపు క్షత్రియ కలింగ గజపతి వడియ రాజుల ప్రతినిధుల సమావేశం
వేదిక - వడ్డెర సంఘ భవనం , నాగేంద్ర నగర్ , కర్నూలు .తేదీ - 18 -5 - 2025 ,ఉదయం 10 గంటలకు ,ముఖ్య అతిథులు సూర్యవంశపు కాలసూర్య శ్రీ రాజా వీర దేవరాజు, బెంగళూరు, కర్ణాటక, మల్లె ఈశ్వరరావు,ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, పల్లపు సుబ్రహ్మణ్యం బత్తుల లక్ష్మీకాంతయ్య,
వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,,
మక్కల శ్రీనివాసులు,కర్నూలు జిల్లా వడియరాజుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,వల్లెపు రాఘవులు, రాష్ట్ర



వడ్డెర సంఘం నాయకులు,ఒంగోలు %ఎ%. వెంకటయ్య కర్నూలు జిల్లా సిటీ ప్రెసిడెంట్,
అంశాలుబీ- 1. సూర్యవంశపు ఒడియ రాజుల క్రీస్తుశకం 1434 నుంచి 1541 వరకు పాలన గురించి , చలనచిత్ర దృశ్యం ప్రదర్శించబడును.
2. వడ్డెర్ల సుస్థిర జీవనస్థితిగతులు ౨ ప్రభుత్వాల సహకారం,
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర్ల ఆర్థిక, సామాజిక, విద్యా ,ఉద్యోగ, రాజకీయ అవకాశాలు .
4. ఆంధ్ర రాష్ట్రంలో వడ్డెరలను ఎస్టీ లో చేర్చడానికి కార్యాచరణ ప్రణాళిక , రాయలసీమలోని వడ్డెర్లందరూ ఈ సమావేశంలో పాల్గొనాలని కోరడమైనది .ఆహ్వానించువారు
డాక్టర్ బత్తుల సంజీవరాయుడు జాతీయ వడ్డెర సంఘం నాయకులు,
జాతీయ బీసీల కార్యదర్శి ,
ప్రాణిమిత్ర జాతీయ అవార్డు గ్రహీత ,కుంచపు శ్రీనివాసులు , జిల్లా ప్రచార కార్యదర్శి , కర్నూలు జిల్లా ఒడియ రాజుల సంక్షేమ సంఘం , దేరంగుల లక్ష్మీనారాయణ, జిల్లా వడ్డెర సంఘం నాయకులు
కుంచపు జానకిరామ్ , రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు
పల్లపు నాగేశ్వరరావు , జిల్లా వడ్డెర సంఘం నాయకులు పాల్గొంటారు

## వేంపెంట గ్రామ గిరిజన మహిళ ఈతమ్మ మృతికి నివాళులు అర్పించి, ఆమె కుటుంబానికి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున 5 వేలు ఆర్థిక సహాయం

**పాములపాడు మే-14 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త గిరిజన అవులయ్య భార్య, ఈతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు టేకూరి.నాగేశ్వరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబాన్ని ఓదార్చి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున 5000/-రూపాయలు ఆర్థిక సాహాయం అందించారు ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్, సుబ్బారావు, రాజేష్,బోనపల్లె వినయ్,వేమారెడ్డి, యువరాజు, నాగేశ్వర నాయక్, డీలర్ మధు,బోనాల భాస్కర్,చంద్ర,నాగరాజు,



చిన్నస్వామి ఆచారి,నులక ప్రసాద్,కిరణ్, జీవన్న,మద్దూరు ప్రసాద్,రాధ కృష్ణ,జనసేన శేషు, రత్నాకర్,యెగ్గొని రాముడు, తాటిపాటి నాయుడు, సుందరాజు, ఎల్లసుబ్బడు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే ఎన్ హెచ్ 340పి భూసేకరణలో 2018 గెజిట్లో ఉన్న 448బి భూమిని వదిలేసి, గెజిట్లో లేని 448ఏ లో ఉన్న జెరూషలేం శాల చర్చి భూమినీ తీసుకోవడం ఏమిటి.

### -హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే అధికారుల అక్రమ చర్యలు రాజ్యాంగానికి విరుద్ధం

### :-యాకోబు,అజయ్ వర్మ (జెరూసలెం మినిస్ట్రీస్ సొసైటీ ఇన్చార్జులు)

**పాములపాడు మే 14 రిపబ్లిక్ న్యూస్:-**
నంద్యాల జిల్లా,పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామ పరిధిలో ఉన్న నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి భూ సేకరణ 2018 గెజిట్లో ఉన్న సర్వే నెంబర్ 448బి భూమిని వదిలేసి, గెజిట్లో లేని 448ఏ జెరూసలేం మినిస్ట్రీస్ సొసైటీకి చెందిన మందిరం భూమిని దౌర్జన్యంగా తీసుకోవడం ఏమిటని ట్రస్టు ఇన్చార్జులు యాకోబు, అజయ్ వర్మ లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జిలు యాకోబు, అజయ్ వర్మ, వారి సంఘ సేవకులు మాట్లాడుతూ జెరూషలేం మినిస్ట్రీస్ సొసైటీకి చెందిన జెరూషలేం శాల చర్చి ప్రస్తుతం భూసేకరణ వివాదానికి గురవుతోందన్నారు. సర్వే నెం. 448ఏ లో ఉన్న ఈ చర్చి భూమిని 340సి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూసేకరణ చేయాలని అధికారులు ప్రయత్నిస్తున్నారన్నారు. భారత ప్రభుత్వం 2018లో జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం, చర్చిని చుట్టూ ఉన్న సర్వే నెంబర్లు 448ఏ మరియు 448బి భూసేకరణ పరిధిలోకి వస్తాయన్నారు. అయితే, 448బి నెంబర్‌లో భూములు ఉన్న పలుకుబడి గల వ్యక్తుల భూమిని వదిలేసి, కేవలం 448ఏ లో ఉన్న చర్చి భూమినే లక్ష్యంగా



తీసుకోవడం వివక్షపూరితమని ఆరోపించారు.
ఈ అన్యాయానికి వ్యతిరేకంగా జెరూషలేం మినిస్ట్రీస్ సొసైటీ ప్రెసిడెంట్ మరియు పాస్టర్ జి.సుధాకర్ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారన్నారు. వారి పిటిషన్ రైట్ ఆపిల్ నెంబర్- 257/2025గా నమోదై, తదుపరి విచారణ ఆగస్టు నెల- 18-08-2025 వ తేదీన జరగనుందన్నారు. హైకోర్టులో కేసు విచారణలో ఉన్నప్పటికీ, అధికారులు చర్చి ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశించి కూల్చివేతకు యత్నిస్తున్నారని అన్నారు. అదేవిధంగా, పాస్టర్ కి బెదిరింపులు, అక్రమ కేసులు బనాయించడం వంటి చర్యలు జరుగుతున్నాయన్నారు.
ఇది భారత రాజ్యాంగంలోని, ఆర్టికల్ 300ఏ (ఆస్తి హక్కు), భూసేకరణ చట్టం, మరియు గౌరవ సుప్రీంకోర్టు తేల్చిన మార్గదర్శకాలకు పూర్తిగా వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. బిమల్ కుమార్ షా వర్సెస్ కోల్ కత్తా(కలకత్తా) మునిసిపల్ కార్పొరేషన్ కేసులో 16-05-2024 న గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో, సరైన విధానాలు పాటించకుండా ఆస్థిని స్వాధీనం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసిందన్నారు.
భారత రాజ్యాంగాన్ని, న్యాయప్రక్రియను గౌరవించి చట్టబద్ధంగా వ్యవహరించాలన్నారు. చర్చిపై అక్రమ చర్యలు తక్షణమే ఆపాలన్నారు. జరూసలేం మందిరం పాస్టర్ కి భద్రత కల్పించాలనీ,హైకోర్టులో ఈ భూమి సేకరణ వివాదం విచారణ పూర్తయ్యే వరకు నేషనల్ హైవే ఎన్ హెచ్ 340సి పనులు నిలిపివేయాలనీ,బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు స్వేచ్ఛా ప్రవర్తనను అనుసరించడం శోచనీయమని జెరూషలేం మినిస్ట్రీస్ సొసైటీ ఇన్చార్జులు యాకోబు, అజయ్ వర్మ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెరూసలేం మందిరం సంఘ సేవకులు కరుణాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## శాంతి భద్రతల పరిరక్షణ, నేరనివారణ లక్ష్యంగా

# జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్

### గడచిన 48 గంటల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 38 మందిపై, బహిరంగంగా మద్యం సేవించిన 136 మందిపై కేసులు నమోదు

### శాంతిభద్రతల నియంత్రణ ,సైబర్ నేరాలపై అవగాహన కార్యాక్రమాల నిర్వహణ

**నంద్యాల క్రైం, మే 14, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంతరణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నిన్న బుధవారం పోలీసు అధికారులు సిబ్బంది విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.నాటు సారాయి, అక్రమ మద్యం విక్రయదారులపై 03 కేసులు నమోదు చేసి 30 లీటర్ల నాటు సారాయిని 39 క్వాటర్ బాటిళ్ళను స్వాదినం చేసుకోవడం జరిగింది. నంద్యాల జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 48 గంటల్లో డ్రైవింగ్ మోటారు వాహనచట్టాన్ని ఉల్లంఘించి వాహానాలు నడిపే 599 మందిని గుర్తించి 4,62,265/- రూపాయలను జరిమాన విధించడం జరిగింది. అదేవిదంగా 131 మంది నుండి 64,210/- రూపాయలను జరిమానను రికవరీ చెయ్యడం జరిగింది.మద్యం సేవించి వాహానాలు నడిపే 38 మందిని గుర్తించి కేసులు నమోదు చెయ్యడం జరిగింది. నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా చట్ట విరుద్ధంగా బహిరంగ



ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని తెలియజేస్తూ 136 కేసులు నమోదు చేయడం జరిగింది. రాత్రి పహారాలలో భాగంగా ప్రతి రోజూ సిబ్బంది వారి స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై,అనుమానితులపై మరియు రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై దృషి నిఘా ఉంచుతూ అనుమానితుల వేలిముద్రలు తీసుకొని రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు, గొడవలు జరగకుండా, మద్యం సేవించి వాహానాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అర్ధరాత్రి దాటాక తెల్లవారుజాము వరకు రాష్ట్రీయ/ జాతీయ రహదారులపై వెళ్తున్న లారీలు, తదితర వాహానాలను ఆపి డ్రైవర్లకు ఫేష్ వాష్ అండ్ గో కార్యక్రమం కొనసాగిస్తున్నారు. జిల్లాలో శాంతిభద్రతల నియంత్రణ, సైబర్ క్రైమ్ నేరాల



నియంత్రణ కొరకు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు, పట్టణాలలో పోలీసు అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని,మియొక్క వ్యక్తిగత వివరాలు అనగా ఓటి బ్యాంక్ వివరాలు,ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని,ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ వాల్ సైబర్ క్రైమ్ ప్రభుత్వ వెబ్సైట్లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## 'మన మిత్ర' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు.




**కర్నూల్లో ప్రతినిధి మే 14(రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో అందిస్తున్న ఈ-సేవలను నగర పౌరులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు సూచించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి 'మన మిత్ర' బ్యానర్ బోర్డులను మేనేజర్ అందించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో వాట్సప్ గవర్నెనెన్స్ తీసుకొచ్చిందన్నారు. వాట్సాప్‌లో 9552300009 నెంబర్ ద్వారా వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు తదితర సేవలను ప్రతి పౌరుడు తన మొబైల్‌లోనే పొందవచ్చని తెలిపారు. దీనిని విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రతి సచివాలయం వద్ద బ్యానర్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజర్ వెల్లడించారు.

## వేంపెంట గ్రామ టిడిపి కార్యకర్త శ్రీకాంత్ మృతికి నివాళులు అర్పించిన నాయకులు,

### ఆయన కుటుంబానికి సింగపూర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5000 రూపాయలు ఆర్థిక సహాయం



**పాములపాడు మే 14 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీకాంత్ మృతి చెందిన విషయం తెలుసుకొని, మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ , సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాంత్ పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ధైర్యంగా ఉండాలని మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని, కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ)అల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్,సుబ్బారావు,రాజేష్,బోనపల్లె వినయ్,యువరాజు,నాగేశ్వర నాయక్,నెంబర్ లక్ష్మన్న, చంద్ర,నాగరాజు,చిన్నస్వామి ఆచారి, జీవన్న,చిన్న హుస్సైనయ్య,మద్దూరు ప్రసాద్,రాధ కృష్ణ,మహానంది,తాటిపాటి నాయుడు,ఎల్లసుబ్బడు,తదితరులు పాల్గొన్నారు.

## చెంచు, గిరిజన,బాలికల గురుకుల పాఠశాలలో, 2025-2026, విద్య సంవత్సరనికి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి - ప్రిన్సిపాల్ మేరీ సలోమీ.



**పాణ్యం,ప్రతినిధి, మే14,ప్రజా రిపబ్లిక్ న్యూస్.** మండలంలోని నెరవాడ మెట్ట సమీపంలో ఉన్న గిరిజన చెంచు బాలికల గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మేరీ . సలోమి తెలిపారు. పాఠశాలలో మూడవ తరగతి ప్రవేశం కొరకు చెంచు బాలికలకు-75 సీట్లు, ఎస్సీ బాలికలకు-2 సీట్లు, ఓ సి -1, బీసీబాలికలకు -1,ఏయిక్యు-1, మొత్తం-80 మంది బాలికలు దరఖాస్తు చేసుకోవాలని అలాగే కేవలం చెంచు బాలికలకు మాత్రమే నాలుగవ తరగతికి-66 సీట్లు, ఐదవ తరగతికి -70 సీట్లు,ఆరవ తరగతికి -65 సీట్లు, ఏడవ తరగతికి -59 సీట్లు, 8వ తరగతికి -60 సీట్లు, 9వ తరగతికి -49 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రకాశం, గుంటూరు, కర్నూలు ఉమ్మడి జిల్లాల బాలికలు ఈ పాఠశాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, విద్యార్థినులు తమ దరఖాస్తులను గురుకుల పాఠశాలలో ఈ నెల 25 వ తేదీలోగా అందజేయాలని, వివరాల కొరకు 8106979149, 7989834662, 7013582204,ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపట్టిన కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు.



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 14)**
కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ లో ఇద్దరు పట్టుబడ్డారు. కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. కర్నూలు జెఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరి పై రూ. 10 వేల జరిమానా విధించారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 6 మంది పై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. కర్నూలు జె ఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరిపై రూ. 1000 జరిమానా విధించారు.

# వీధి వ్యాపారస్తులుగా నమోదు అవ్వండి

## - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు ప్రతినిధి మే 14(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో వీధి వ్యాపారం చేసుకుంటున్న వారందరూ సంక్షేమ కార్యదర్శుల ద్వారా చేపట్టిన సర్వేలో నమోదు చేసుకోవాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వీధి వ్యాపారుల కోసం స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా వీధి వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మంగళవారం నుండి ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 17 వరకు జరుగుతుందని, వీధి వ్యాపారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం స్థానిక సచివాలయంలో సంక్షేమ కార్యదర్శిని సంప్రదించాలని కమిషనర్ వీధి వ్యాపారులకు సూచించారు.

# కౌతాళం ఉసేనికి కన్నీటి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే

**మంత్రాలయం మే15(రిపబ్లిక్ న్యూస్):-**



కోసిగి మండలం చిన్న బొంపల్లి గ్రామ వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కౌతాళం ఊసేని (42) మంగళవారం మధ్యాహ్నం గుండెపోటుతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి,మండల ఇంచార్జీ జిల్లా కార్యదర్శి మురళీ మోహన్ రెడ్డి బుధవారం ఉదయం చిన్న బొంపల్లి గ్రామానికి చేరుకుని,ఉసేని మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పిల్లలను ఓదార్చుతూ భావోద్వేగానికి లోనయ్యారు.పిల్లల చదువుల ఖర్చులు భరిస్తామని,కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, మనోధైర్యాన్ని ఇస్తూ,ఉసేని కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మట్టి ఖర్చుల నిమిత్తం బాలనాగిరెడ్డి గారు 20 వేల రూపాయలు అందజేశారు. ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి వెంట యంపిపి ఈరన్న, కన్వీనర్ బెట్టనగౌడ,యన్ నాగరాజు, బసిరెడ్డి,దొడ్డి నర్సన్న,మాన్వి వెంకటేష్,గట్టు భీమయ్య,వడ్డే ఉలిగయ్య, తుమ్మిగనూరు ఈరన్న, అగసనూరు నాగేష్ యన్ వీరారెడ్డి,ఇతర గ్రామాల నాయకులు, తదితరులు నివాళులు అర్పించారు.

# సంతి సవెలాల్ మహారాజ్ నూతన ఆలయ ప్రారంభోత్సనికి, వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నా టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి





**మంత్రాలయం మే15(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం నియోజకవర్గం పరిధిలో టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి మొదటగా సింగరాజనహల్లి గ్రామంలో సంతి సవెలాల్ మహారాజ్ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని నియోజకవర్గం ప్రజలు రైతులు కూటమి నాయకులు కార్యకర్తలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కోసిగి, కౌతాళం,పెద్ద కడుబురు మండలం, అలాగే ఆదోనిలోని పలు వివాహ వేడుకలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.లి

# నగరమంతా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## - నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు ప్రతినిధి మే 14(రిపబ్లిక్ న్యూస్)**
నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో ప్రత్యేక సిబ్బందితో, జెసిబిలతో పూడికతీత పనులు చేపట్టామని, అలాగే హంద్రీ నదిలో పేర్కొన్న ముళ్లపొదల తొలగింపు పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయన్నారు. వెలువడిన వ్యర్థాలతో రాజ్ విహార్ ఎల్లమ్మ ఆలయం నుండి బుధవారపేట వరకు హంద్రీ తీరాన బండ్ రహదారి నిర్మాణానికి వినియోగిస్తున్నామని కమిషనర్ తెలిపారు. సుద్దవాగులో వ్యర్థాల తొలగింపు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, తీసిన వ్యర్థాలను సుద్దవాగు నుండి తరలిస్తున్నామని అన్నారు.నగర ప్రజలు సైతం నగరపాలకకు సహకరించి తమ ఇళ్ళలో వెలువడే వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ ప్రజలను కోరారు. వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయరాదని, అలాగే వాటిపై శాశ్వత నిర్మాణాలు సైతం చేపట్టరాదని సూచించారు. తద్వారా పరిసర ప్రజలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. ఏవైనా పారిశుద్ధ్య సమస్యలుంటే నగరపాలక హెల్ప్ లైన్ నెంబర్ 7422992299 కు లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు.

# ఉల్చాల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించండి - డివైఎఫ్ఐ

**కర్నూల్ ప్రతినిధి మే 14 (రిపబ్లిక్ న్యూస్)**



ఉల్చాల గ్రామంలో తాగేటి సమస్య పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ జిల్లా నాయకులు హుస్సేన్ బాషా అబ్దుల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ సూపరిండెంట్ నాగేశ్వరరావు గారికి వినతి పత్రం అందచేశారు.ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో తీవ్రమైన నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.గత 15 రోజులుగా మంచినీళ్లు రావడంలేదని దానికి కారణం అడిగితే బావాపురం స్కీం నుండి వచ్చే నీటి దగ్గర మోటర్ చెడిపోయింది దాని కారణంగా రావడం లేదని గ్రామ అధికారులు తెలియజేస్తున్నారు. 17 రోజుల నుండి మోటార్ చెడిపోయిన స్పందించకుండా నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వెంటనే మోటర్ చేయించి గ్రామ ప్రజల దాహాన్ని తీర్చాలని తెలియజేశారు. అలాగే గ్రామానికి ప్రత్యేక పైప్ లైన్ వేసి శాశ్వత నీటి సమస్య కోసం ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ ఈ గారు మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం లోపు మోటార్ రిపేర్ చేయించి నీళ్లు అందిస్తామని ప్రత్యేక పైప్లైన్ కోసం ప్రభుత్వం తీసుకువెళ్లి పైప్ లైన్ వచ్చేలాగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో సర్జరీ సేవల ప్రారంభం

## -ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,






**కర్నూలు ప్రతినిధి మే 14( రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో సర్జరీ సేవలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. తద్వారా రాష్ట్రంలో అధునాతమైన క్యాన్సర్ చికిత్స కర్నూలు లో అందబోతుందన్నారు.ఇప్పటికే కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వైద్య రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు%ౌ% సర్జికల్ ఆంకాలజీ, జనరల్ ఆంకాలజీ లలో సర్జరీలను వైద్యులు చేయనున్నట్లు తెలిపారు.అత్యాధునిక పద్ధతిలో వైద్యులు అనేక సర్జరీలు చేశారన్నారు..వార్డులను పరిశీలించి



వైద్యులు అందిస్తున్న సేవలపట్ల చాలా సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే గర్వించదగ్గ కర్నూలు ఆస్పత్రిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా పటిష్టపరిచే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.
స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్, డా.ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటేశ్వరరావు, అనస్థీషియా హెచ్వోడి, డా.విశాల, అనస్థీషియా ప్రొఫెసర్, డా.రామ్ శివ నాయక్, సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.హేమనలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ అనస్థీషియా అసోసియేట్ ప్రొఫెసర్, డా.భారతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కాంచన, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో డంప్ యార్డు

**మంత్రాలయం మే15(రిపబ్లిక్ న్యూస్):-**



పర్యావరణాన్ని దగ్గరుండి ప్రత్యక్షంగా నాశనం చేస్తున్న వైనం అనధికారికంగా వ్యవసాయ బావిని డంప్ యార్డ్ గా ఏర్పాటుచేసిన అధికారులు.కోసిగి మండలంలో స్థానిక రంగప్ప గట్టు సమీపంలో కోసిగి దొడ్డి బెళగల్ రోడ్డులో ని పంట పొలాల్లో కోసిగి పంచాయితీ అధికారులు నీళ్లు లేని బావిని డంప్ యార్డుగా ఏర్పాటు చేసి పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తున్నారు. ఈ విషయంపై రైతులు పలుమార్లు పంచాయతీ అధికారులను నిలదీసిన పట్టనట్లు వ్యవహ రిస్తున్నారు. నీళ్ల లేని వ్యవసాయ బావిలో ఊర్లోని చెత్తాచెదారం, ప్లాస్టిక్ బాటిల్స్ హాస్పిటల్స్ సంబంధించినటువంటి కెమికల్స్,సిరంజిలు పడవేయడంతో పశువులు వాటిని తిని అనారోగ్యానికి గురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. మండల స్థాయిలో అనేక చోట్ల డంప్ యార్డు ఏర్పాటు చేసి ఉన్నప్పటికీ ఇలా పంట పొలాల్లో చెత్తాచెదారం పడవేయడం చాలా విడ్డూరమని రైతులు వాపోతున్నారు.

# గరుడ వాహనంపై శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి గ్రామోత్సవం

**అవుకు మే 14 రిపబ్లిక్ న్యూస్**



అవుకు పట్టణంలోని కోటవీధి ప్రాంగణంలో కొలువైన శ్రీ భూలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి తిరుణాల మహోత్సవాలలో భాగంగా మంగళవారం అర్ధరాత్రి చెన్నకేశవ స్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా బుధవారం తెల్లవారుజాము వరకు స్వామి వారి ఊరేగింపు కొనసాగింది ప్రత్యేకంగా మంగళ వాయిద్యాలు వివిధ సంస్కృతిక కార్యక్రమాల తో భక్తుల గోవింద నామస్మరణం మధ్య గ్రామోత్సవం నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలోస్వామి వారిని దర్శించుకున్నారు

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, ప్రతినిధి మే 14(రిపబ్లిక్ న్యూస్)**
ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. తొలుత ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుండి సి క్యాంప్ రైతు బజార్ లో ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. రైతు బజార్ లో ముఖ్యమంత్రి ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు, ఇద్దరు రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.ఈ సారి స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర థీమ్ " బీట్ ది హీట్" అనే అంశం వల్ల జరుగుతోందన్నారు..అందుకనుగుణంగా సి క్యాంపు రైతు బజార్ తో పాటు నగరంలో కూడా స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర సందర్భంగా తగిన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రైతు బజార్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తారని,ఆదోని సబ్ కలెక్టర్ సహాయకులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు..ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సి క్యాంపు రైతు బజార్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్యాక్ డ్రాప్, సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సీఎం పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ తగిన బందోబస్త్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రజా వేదిక వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. అదే విధంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు రెండు పిజిఆర్ఎస్ కౌంటర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. సౌండ్ సిస్టమ్ అరేంజ్మెంట్, ఇంటర్నెట్ కనెక్షన్ లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు.. ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నీ ఆదేశించారు.. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు%ౌ%మెడికల్ క్యాంప్ లు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ డిఎమ్హెచ్ఓ ను ఆదేశించారు.. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్పీ, ఆర్టీఓ, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు.సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కొండయ్య, అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తో కలిసి రైతు బజార్, కేంద్రీయ విద్యాలయ పక్కన ప్రజా వేదిక ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.. తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.. పర్యటనలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే వధూవరులకు బంగారం పుస్తెలు, పట్టు వస్త్రాలు పంపిణీ



**కర్నూల్లో ప్రతినిధి మే 14 రిపబ్లిక్ న్యూస్**
మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మే 16 తేదీన వివాహం చేసుకుంటున్న జంటలకు ఈరోజు టీజీ స్వగృహంలో పట్టు వస్త్రాలు, కాళీ మెట్టెలు, బంగారు తాళిబొట్టు పంపిణీ చేశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం 75 జంటలు మే 16న వివాహంతో ఒక్కటి కానున్నారు. వీరందరికీ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి రాజ్యలక్ష్మి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సతీమణి శ్రీమతి శిల్పా భరత్, మౌర్య ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు పట్టి వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా మే 16న ఒక్కటయ్యే వారికి తమ కుటుంబం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈసారి వివాహం



చేసుకున్న వారికి ఒక్కొక్క జంటకి తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో పాటు 80 వేల రూపాయల నగదును కూడా అందజేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని టీజీ కుటుంబ సభ్యులు తెలిపారు

# "వీధినాటకము ద్వారా హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ పై అవగాహన"

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 14, రిపబ్లిక్ న్యూస్**

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ, తాడేపల్లి, గుంటూర్ జిల్లా వారు జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటాజీ ఫర్ హెచ్.ఐ.వి. / ఎయిడ్స్, క్లస్టర్ కాకినాడ వారు సంయుక్తంగా 13 మే 2025 నుండి 29 మే 2025 వరకు కాళాజాతర బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ మరియు సుఖవ్యాధులపై అవగాహన కార్యకామములు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమములో భాగంగా ఈ రోజు ఆగగా తేది. 14-05-2025 దినం: ....శ్రీరామ్ కాలనీ, పార్లవపేట, కాకినాడ, కాకినాడ. మండలము శ్రీరామ్ నగర్ గ్రామంలో వీది నాటకం ద్వారా హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ మరియు వ్యాధి ఎలా



వస్తుంది, ఎలా వ్యాపించాడు, హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ మరియు సుఖవ్యాధులు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలీ, హచ్.ఐ.వి./ఎయిడ్స్, సుఖవ్యాధులు మరియు క్షయవ్యాధి సంభందం గూర్చి, సుఖవ్యాధులు మరియు చికిత్స గూర్చి, కండోము యొక్క ఉపయోగము గూర్చి ప్రజలలో అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు మరియు %ఖఎ=% శైలజ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, కాకినాడ జిల్లా, %ూా%. బుజ్జి బాబు జిల్లా సూపెర్వైసోర్ మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ....................మూగు రాజు, లోకల్ లీడర్, శైలజ, %ూాచీవీ%, వరలక్ష్మి, %ూాచీవీ% మరియు ఆశ వర్కర్స్, వినోద్ బాబు, ఐసీటీసీ కాన్సిలర్, ఉమామనో వికాస కేంద్రం సంస్థ నుండి రాజా, మోహన్, సోంబాబు, సుబ్బా రావు, దేవరాజు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ ను పరామర్శించిన ముద్రగడ గిరిబాబు



**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 14 రిపబ్లిక్ న్యూస్:** ప్రముఖ గాంధీయవాది, ది ఈస్టు గోదావరి ఖాదీ రూరల్ డెవలప్ మెంట్ సంస్థ మాజీ మేనేజర్ సత్తి పశుపతి రావు(90) ఇటీవల మృతి చెందటంతో ఈ సందర్భంగా పశుపతి రావు తనయుడు అన్నవరం లే ఔట్ లో నివసిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ సత్తి బాలకృష్ణ మూర్తి ని బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు స్థానిక పార్టీ నాయులతో వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా నాన్నగారు పశుపతి రావు ప్రధానంగా ముద్రగడ పద్మనాభం,ఆకుల రామకృష్ణ లతో ఆప్యాయంగా ఉండేవారని, అలాగే ప్రముఖ దివంగత కోనసీమ కాపు నాయుకులు ఆర్.వి.సుబ్బారావు,నల్లా సూర్య చంద్రరావు, సలాది స్వామి నాయుడు తదితరులు తో ఉన్న చనువు గా ఉన్న అనుబంధాలను ముద్రగడ గిరిబాబు కు సవివరంగా వివరించారు. స్థానిక నాయకులు సరమర్ల మధుబాబు, నరాల శ్రీనివాస్, గణేషుల బాబ్జి, న్యాయవాది రాయి శ్రీనివాసరావు, సుధీప్ లు కూడా పరామర్శించారు.

# చిత్తూర్ బౌద్ధ సంగం ఆధ్వర్యంలో కారకంపల్లి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ!

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 14 మే (రిపబ్లిక్ న్యూస్ ):**

చిత్తూర్ జిల్లా తవనంపల్లి మండలం, ప్రసిద్ధ కానిపాకం ఆలయం సమీపంలోని కారకంపల్లి గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చిత్తూర్ బౌద్ధ సంగం అధ్యక్షులు సోమరాజులు ఆధ్యక్షతన, బౌద్ధ సంఘ సభ్యులు డాక్టర్ సుధాకర్, పార్థ సారథి, ఉదయ్ బౌద్ధ సాంప్రదాయంలో భాగంగా

బుద్ధ వంధనం తో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం దిగువ కరకంపల్లి యువకులు, ప్రకాష్ కృషి తో అంబెద్కర్ విగ్రహ దాతలు నాగరాజు వారి తల్లి తండ్రులు వరదరాజులు, కుప్పమ్మా జ్ఞాపకార్థం, అంబేద్కర్ విగ్రహాన్ని వారి పేరు కలిగిన శిలా ఫలకాన్ని, వారి జ్యేష్ఠ కుమార్లు మరియు బౌద్ధ సంఘ జిల్లా అధ్యక్షులు సోమరాజులు తో బాటు అతని కుటుంబ సభ్యులు నాగరాజు మరియు, కవిరాజు కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించడం తో సభ మొదలయింది, అనంతరం అతిధులు, మహాసముద్రం కృష్ణన్ తో బాటు బి.ఎస్. పి. పార్టీ నాయకులు అశోక్,



నాగేశ్వరావు,ఉదయ్,కారకంపల్లి శభాని ఉద్దేశించి అంబేద్కర్ వాధాన్ని ప్రజలకి పాటలతోను, కవితలుటతోను వివరించాగా, గ్రామ పెద్దలు, మునిరాజు, తిరుపతి గణేష్, గ్రామ యువకులు ప్రకాష్, ఉదయ్, మౌనిష్ తో బాటు ఎక్కువ సంఖ్యలో గ్రామ స్త్రీలు, పెద్దలు ఈ విగ్రహ ఆవిష్కరణ సభలో పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ కి జై జైలు పలికారు, గ్రామస్థులు అతిధులందరికి ప్రత్యయేక శ్రద్ధతో భోజనం అందించడం తో కార్యక్రమాన్ని విజవంతం చేశారు!!



# కాకినాడ పట్టణంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్.. 23 మోటార్ సైకిళ్లు సీజ్

**కాకినాడ జిల్లా ప్రతినిధి మే 14 రిపబ్లిక్ న్యూస్**

కాకినాడ : జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, కాకినాడ ఎఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ ఆదేశాల మేరకు, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డిఎస్. చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తిమ్మాపురం జగనన్న కాలనీలో రికార్డు లేని 23 మోటార్ సైకిల్స్ ను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం ఇంచార్జ్ ఎస్సై రాంబాబు, ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు, గొల్లపాలెం ఎస్సై మోహన్ మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది,క్యూఆర్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్యుల సలహా మేరకే మందులను, టాబ్లెట్లను వాడాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

**ఎలాంటి ఆస్వస్థత కైన వైద్యుల వద్ద చికిత్స ఉత్తమం**

**మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దని సూచన.**

**మారుమూల గ్రామాల ఆదివాసీల కై మెగా మెడికల్ క్యాంపు ఏర్పాట్లు.**

**బోథ్ మండలం పట్నాపూర్ గ్రామం నందు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.**

**పాల్గొన్న 250 మంది మారుమూల ఆదివాసీ గిరిజనులు**

**జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స.**

**యువతకు, ప్రజలకు గంజాయి మరియు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన.**




**ఆదిలాబాద్ జిల్లా మే 14 (రిపబ్లిక్ న్యూస్):-**

మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున బోథ్ మండలం పట్నాపూర్ గ్రామం నందు ఈరోజు జిల్లా వైద్యశాఖ మరియు నిర్మల్ స్వప్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రారంభించడం జరిగింది. మొదటగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు డప్పు వాయిద్యాలు నడుము స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, వైద్య బృందం తో రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరం నందు జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స నిర్మల్ స్వప్న మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో వైద్య చికిత్సలను అందజేయడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు బోథ్ మండలం పట్నాపూర్, ఇన్కర్పల్లి, సుర్దాపూర్ మేడిగుడ్ గ్రామ ల నుండి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం నందు పాల్గొని వైద్య చికిత్సలను పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రజలందరూ వైద్య చికిత్సలను పొంది ఉచితంగా మందులను మాత్రమే వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. అదేవిధంగా ఆదివాసీలు గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని అదేవిధంగా దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని తెలియజేశారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని సరైన వయస్సు వచ్చిన తర్వాత వారికి త్వరలోనే లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అర్హత ఉన్న వారు ప్రభుత్వ విధివిధానాల ప్రకారం లైసెన్సులను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు,







ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి

**కర్నూలు ప్రతినిధి మే 14 (రిపబ్లిక్ న్యూస్)**

రాయలసీమ యూనివర్సిటీ లో జరుగుతున్న ఆక్రమాలను అరికట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు తెలిపారు. రాయలసీమ యూనివర్సిటీ లో నెలకొన్న వివాదాలపై ప్రజా సంఘల ఆధ్వర్యంలో బీసీ భవన్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ లో విద్యార్థులకు మేలు జరిగేలా అధికారులు, విద్యార్థి సంఘాల నాయకులు పనిచేయాలని కోరారు. ఈసందర్భంగా నక్కలమిట్ట శ్రీనివాసులు మీడియా తో మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ లో చదువుకున్న విద్యార్థులకు పీహెచ్ డీ లు ఇవ్వకుండా బయటి వ్యక్తులకు ఇస్తున్నారన్నారు. విద్యార్థుల జీవితాలతో యూనివర్సిటీ అధికారులు ఆడుకుంటున్నారని తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఓ అధికారి సహకారంతో కొంత మంది విద్యార్థులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని నక్కల మిట్ట శ్రీనివాసులు ఆరోపించారు. యూనివర్సిటీలో ప్రస్తుతం నెలకొన్న వివాదాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతామన్నారు.



# మాలల గొంతుక దాసరి చెన్నకేశవులు పోరుబాటలో మేము సైతం

**: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ పీపుల్ ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజ్ !**

**చిత్తూర్ 14 మే 2025( రిపబ్లిక్ న్యూస్ ):**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గంలో మల్లం గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన సురేష్ కుటుంబానికి, న్యాయం చెయ్యాలి అనీ ఏకమై అధికృవర్గ గ్రామాన్ని ప్రశ్నించిన మల్లం గ్రామాన్ని (మాల పల్లిని) అగ్రవర్ణ గ్రామం టిఫన్, మరియు అత్యవసర సరుకులు దుకానం లో బహిష్కరించిన సంఘటన పై, నవ్య శాస్త్ర్య యుగంలో కుల బహిష్కరణ మూర్కత్వన్ని ప్రశ్నిస్తూ, బాధిత సురేష్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయకపోవడం పై నిరసన తెలుపుతూ,సుప్రీమ్ కోర్టులో కేసు నమోదు చేసి,బాధిత కుటుంబానికి భరోసా ఇస్తూ ప్రశ్నించడంలో అందరికన్నా ముందుకు దూసుకు వెళ్తున్న ,ఆంధ్ర రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా (భీమారావు అంబేద్కర్ ) అధ్యక్షులు డాక్టర్ దాసరి చిన్నకేశవులు తో బాటు ఉద్యమంలో తోడుగా ఉంటున్న రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు కి అభినందనలు తో, ఈ పోరాటంలో పాల్గొన్న మండల గ్రామ అంబేద్కర్ యవతకి ,డాక్టర్ దాసరి చెన్నకేశవులు గారీ నాయకత్వంలో రాజి లేని పోరాటాన్ని నేరపుతున్న రిపబ్లిక్ పార్టీ అఫ్ ఇండియా భీమారావు అంబేద్కర్ శ్రేణులు తో బాటుగా మా శ్రేణులు ఇక మీదటా ప్రతి ఉద్యమంలోను మేము సైతం మీతో అంటూ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ పీపుల్ ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాక్షులు బాలరాజ్ రిపబ్లిక్ మీడియా తో తెలుపుతూ దాసరి చెన్నకేశవులు అన్న మొదలుపెట్టిన ఉద్యమంలొ అతను విజయం సాధించాలని కోరుకున్నారు!!









# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:-డిఎస్పీ ఉపేంద్ర బాబు

**మంత్రాలయం మే15(రిపబ్లిక్ న్యూస్):-**

ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉపేంద్ర బాబు వెంట కౌతాళం సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ) అశోక్ కుమార్ తన సిబ్బంది కౌతాళం మండల పరధిలోని రౌడూరు,నదిచాగి గ్రామాలకు వెళ్ళారు. ఆ గ్రామాలలో ఫ్యాక్షన్ పికెట్లను వివరించారు. అలాగే ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల మధ్య ఉండే సరిహద్దు బాపురం ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులను డిఎస్పి తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం అయినది. నదిచాగి గ్రామంలో పబ్లిక్ మీటింగ్ పెట్టి నేను సైబర్ అవేర్నెస్, పబ్లిక్ సేఫ్టీ అవేర్నెస్ ,ఉమెన్స్ అవేర్నెస్ మరియు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ల గురించి అవగాహన కల్పించినారు.

ఆకస్మికంగా పోలీస్ స్టేషన్ తనిఖీ:-

ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు కోసిగి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కోసిగి ఎస్ఐ హనుమంతు రెడ్డి అలాగే సంతృప్తి వ్యక్తం చేయడమైనది, దీంతోపాటు జనరల్ విసిట్ లో భాగంగా సిబ్బంది అందరికీ తగు సూచనలు సలహాలు ఇచ్చి అసాంఘిక కార్యక్రమాలు చేసే వారిపై నిఘా ఉంచాలని చట్ట పరిధిలో పని చేయాలని సూచించడమైనది.



# 10కోట్ల మంది రైతులకు భారీ శుభవార్త

## వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల

**న్యూఢిల్లీ, మే 14 రిపబ్లిక్ న్యూస్ :** దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు




ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హెూంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

# జైల్లో అదనపు సౌకర్యాలు కల్పించండి

## గాలి జనార్ధన్ రెడ్డి పిటిషన్



**హైదరాబాద్, మే 14 రిపబ్లిక్ న్యూస్ :** ఓబుళాపురం మైనింగ్ కుంభకోణం కేసులో చంచల్‌గూడ జైలులో శిక్ష అనుభవిస్తున్న గాలి జనార్దనరెడ్డి, తనకు జైలులో అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ నాంపల్లి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం సీబీఐ కోర్టు గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారించి ఏడేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. జైలులో ఇప్పటికే అందుతున్న వసతులకు తోడు, మరిన్ని వ్యక్తిగత, ఆరోగ్య సంబంధిత అదనపు సదుపాయాలు కావాలని గాలి జనార్దనరెడ్డి అభ్యర్థించారు. ఇందుకోసం తన న్యాయవాదుల ద్వారా నాంపల్లిలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ కోర్టు రిజిస్ట్రీ వద్ద పరిశీలనలో ఉంది. త్వరలో విచారణకు స్వీకరించాలా అనే విషయంలో న్యాయమూర్తి నిర్ణయం తీసుకోనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ స్కాం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో గాలి జనార్దనరెడ్డి, ఆయన సహచరులు అక్రమంగా ఖనిజ సంపదను తవ్వి వేల కోట్ల రూపాయల మేర అక్రమ ఆదాయాన్ని సంపాదించినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింది. విచారణ అనంతరం కోర్టు ఆయనకు శిక్ష విధించింది.

# పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

## స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన

**న్యూఢిల్లీ,మే 14 రిపబ్లిక్ న్యూస్ :** పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

# మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ,మే 14 రిపబ్లిక్ న్యూస్ :** భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడించిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

# భారత ప్రభుత్వం కీలక నిర్ణయం

## చైనా ప్రభుత్వ అధికార మీడియా ఖాతాల నిషేధం

**న్యూఢిల్లీ, మే 14 రిపబ్లిక్ న్యూస్ :** భారత సాయుధ బలగాలపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నాయన్న కారణంతో భారత ప్రభుత్వం బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. చైనా ప్రభుత్వ అధికార మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్ మరియు జిన్హువా కు చెందిన ఎక్స్ ఖాతాలను నిషేధించింది. ఈ సందర్భంగా, చైనాలోని భారత రాయబార కార్యాలయం ఇటీవల వాటిని తప్పుడు వార్తల ప్రచారం చేయొద్దని హెచ్చరించినా, అవి తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని కొనసాగించడంతో ఈ చర్య తీసుకుంది. పాకిస్థాన్ అనుకూల ఖాతాలు మరియు కొన్ని అంతర్జాతీయ మీడియా వేదికలు భారత రాఫెల్ యుద్ధ విమానం కూల్చివేశారన్న తప్పుడు వార్తను వైరల్ చేయగా, పీఐబీ ఫ్యాక్ట్ చెక్ బృందం దానిని తప్పుడు సమాచారం అని ఖండించింది. పాకిస్తాన్ ప్రచారం చేసిన ఫోటో 2021లో పంజాబ్‌లోని మోగా జిల్లాలో కూలిన మిగ్-21 కు సంబంధించినదని అధికారికంగా స్పష్టం చేసింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రాంతాల పేర్ల మార్పుపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందన ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలకు చైనా నకిలీ పేర్లు పెట్టడాన్ని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. "అరుణాచల్ ప్రదేశ్ భారతదేశానికి విడదీయరాని భాగం" అని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ు "చైనా ఎన్నిసార్లు పేర్లు పెట్టినా వాస్తవం మారదు" అని పేర్కొన్నారు.

# కాల్పుల విరమణతో మోడీ ఇమేజ్ పెరిగిందా..తగ్గిందా!



**మే 14 రిపబ్లిక్ న్యూస్ :** పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రధాని మోడీ రాజకీయ ఇమేజ్‌ను ప్రభావితం చేసిందా అన్న చర్చ దేశ ప్రజల మధ్య తీవ్రంగా సాగుతోంది. ఆపరేషన్ సిందూర్, బాలాకోట్ దాడులతో ఉగ్రవాద వ్యతిరేక యోధుడుగా ఇమేజ్‌ని సొంతం చేసుకున్న మోడీ ఇప్పుడు ఎందుకిలా చేశారు అనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్తాన్ ఎంతగానో బెదిరిపోయింది. అది అనివార్యంగా చర్చలకు వచ్చేలా చేసింది. అయితే, యుద్ధ క్షేత్రంలో దాయది పై పూర్తిగా పై చేయి సాధించిన భారత్.. మరోమారు అది వికృత చేష్టలకు పాల్పడకుండా ఎలాంటి ఒప్పందాలు లేకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకుంది అనేది ప్రశ్న. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌ని భయపెట్టగలిగాము..కానీ అది ఎంత కాలం అనే ప్రశ్న అనివార్యంగా వస్తుంది. ఒకవైపు, కాల్పుల విరమణ.. మరోవైపు పాకిస్తాన్ ఎప్పటిలాగే ఎల్ఓసీ వద్ద తన కుక్కబుద్ధి ప్రదర్శన. అది మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేసేందుకు అందివచ్చిన అవకాశాన్ని భారత్ ఎందుకు వదులుకుంది? ఏ ఒత్తిడులకు తలొగ్గి కాల్పుల విరమణకు ఒప్పుకుందో ప్రధాని మోడీ ప్రజలకు చెప్పాలంటూ ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం రాజకీయ రాజీగా విమర్శలు ఎదుర్కొంటోంది. అయితే ఈ నిర్ణయం మోడీ దీర్ఘకాల వ్యూహాత్మక దృష్టిని ప్రతిబింబిస్తుందని అధికార వర్గాలు అంటున్నాయి. కానీ దీనిని అర్థం చేసుకునే స్థితిలో ఇప్పుడు భారత ప్రజలు ఉన్నారా? విమర్శకులు కూడా ఈ నిర్ణయాన్ని మోడీ స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్‌కు ఎదురుదెబ్బగా చూస్తున్నారు. పాకిస్తాన్ బలహీనత, అంతర్జాతీయ ఒత్తిడి ఈ ఒప్పందానికి దారితీశాయనేది బహిరంగ రహస్యం. ఏదేమైనా, ఆపరేషన్ సిందూర్ తో ప్రధాని మోడీ ఇమేజ్ ఒక్కసారిగా పైకెళ్లి, ఆ తర్వాత ఆయన భక్తులు కూడా ఉస్సూరుమనే పరిస్థితి ఏర్పడిందనేది కళ్లముందు కనిపిస్తున్న నిజం. వారే కాదు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, మేధావులు, రక్షణ రంగ నిపుణులు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా ప్రతీ ఒక్కరూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. దీంతో ఆత్మరక్షణలో పడిన ప్రధాని మోడీ డ్యామేజీ కంట్రోల్‌కు దిగినట్టు కనిపిస్తోంది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించడం, ఆ మరుసటి రోజే పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించడం ఇందులో భాగమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'కాల్పుల విరమణ'పై ఆగ్రహంతో ఉన్న వారిని తన ప్రసంగంతో దారికి తెచ్చుకోవాలని ప్రధాని మోడీ ఎంతో ప్రయత్నించారు. భావోద్వేగపూరిత సంభాషణలతో స్పీచ్‌ను కొనసాగించారు. అయితే, ప్రజలు, మేధావులు మోడీ నోటివెంట వినాలనుకొన్నది సెంటిమెంట్ స్పీచ్ కాదు. 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని ఎందుకు, ఏ పరిస్థితుల్లో అంగీకరించాల్సి వచ్చిందన్న దానిపైనే అందరి ఆసక్తి నెలకొంది. అయితే, తన ప్రసంగంలో ఆ విషయాన్నే మోడీ దాటవేశారు. 'ట్రంప్ వాణిజ్య బెదిరింపుల వ్యాఖ్యల'పై కూడా ఆయన స్పందించలేదు. దీంతో మోడీ వైఖరిపై అందరూ మండిపడ్డారు. ప్రసంగం నిస్తేజంగా ఓ ప్రహసనంలా సాగిందని ధ్వజమెత్తారు. జాతినుద్దేశించి మాట్లాడటం పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యామ్నాయం కాదని, బాధ్యతల నుంచి ప్రధాని తప్పించుకోలేరని ప్రముఖ జర్నలిస్ట్ రాజు పార్లేకర్ వంటి వారు బహిరంగంగానే విమర్శించారు. 'ట్రంప్ వాణిజ్య వ్యాఖ్యల'పై తన ప్రసంగంలో ఒక్కమాట కూడా ప్రధాని ఎత్తలేదు. అయితే, ప్రసంగం అయ్యాక.. అమెరికాతో చర్చల్లో వాణిజ్యం ప్రస్తావనే రాలేదంటూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఓ మొక్కుబడి ప్రకటనను విడుదల చేశాయి. దీంతో నెటిజన్లు మరింతగా మండిపడ్డారు. మొత్తంగా తన ప్రసంగం కూడా ప్రభావం చూపలేదని గ్రహించిన ప్రధాని మోడీ మంగళవారం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి జవాన్లతో ముచ్చటించారు. పనిలోపనిగా సైనికుల్లో ధైర్యాన్ని నింపేలా ప్రసంగించారు. భారత ఆడపడుచుల సిందూరం తుడిచిన వారి నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశామంటూ మాట్లాడారు. భారత్‌ను, ప్రజలను రక్షించుకోవడానికి ఎంత పెద్ద నిర్ణయమైనా తీసుకొంటామన్నారు. ఐతే, ఈ పర్యటన కూడా బెడిసికొట్టినట్టే కనిపిస్తోంది. జవాన్లతో మోడీ చేసిన వ్యాఖ్యలపై కూడా నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. 'పహల్గాం మహిళల సిందూరాన్ని దూరం చేసిన ఉగ్రవాదులను, వారిని ఎగదోసిన పాక్‌ను విడిచిపెట్టడమేనా మీరు చెప్తున్న ఆ పెద్ద నిర్ణయం' అంటూ నెటిజన్లు మోడీ వీడియోను ట్యాగ్ చేస్తూ ఎద్దేవా చేస్తున్నారు. యుద్దానికి ముందు లేదా యుద్ధం జరుగుతున్నప్పుడు నాయకుడు అనే వాడు సైన్యంలో ధైర్యాన్ని నూరిపోయడం చూశాంగానీ, యుద్ధం పూర్తయ్యాక వెళ్లడమేంటని మోడీని ఉద్దేశిస్తూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. లైవ్ స్ట్రీమింగ్, యూట్యూబ్, ఎఫ్‌బీ, ఎక్స్ లైవ్ వీడియోల్లో మోడీ ప్రసంగాల కు వ్యూయర్‌షిప్ భారీగా తగ్గింది. మరోవైపు, 'కాల్పుల విరమణ' నిర్ణయంపై నెటిజన్లు మోడీ సర్కారుపై విమర్శలు చేయడం .. ఇంతలో 'మాదే విజయమ'ని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించటం జరిగిపోయాయి. పాక్ సైనికులు మిఠాయిలు పంచుకొంటూ సంబురాలు చేసుకొన్న వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో మోడీ ప్రభుత్వంపై విమర్శల తీవ్రత మరింత పెరిగింది. ఇంటా బయటా ముప్పేట దాడి పెరుగుతుండటం, ఇంతలోనే 'కాల్పుల విరమణ' నిర్ణయాన్ని పక్కనబెట్టి సరిహద్దుల్లో పాక్ మళ్లీ డ్రోన్ల దాడులతో కవ్వింపులకు పాల్పడుతుండటంతో ఎన్డీయే ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అయ్యింది. డ్యామేజీ కంట్రోల్ చేసుకోకుంటే పరిస్థితి చేజారే ప్రమాదమున్నదని గ్రహించిన ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. అయితే, అంతకు ముందే లైన్‌లోని వచ్చిన ట్రంప్.. వాణిజ్యం ఆపేస్తానని బెదిరించడంతోనే భారత్-పాక్ కాల్పుల విరమణకు ఒప్పుకొన్నాయని బాంబు పేల్చారు. దీంతో మోడీ సర్కారు తీవ్ర ఇరకాటంలో పడింది. మొత్తంగా 'కాల్పుల విరమణ' ప్రకటన, దాని తదనంతర పరిణామాలపై ప్రధాని మోడీ ఆత్మరక్షణలో పడి ఇమేజ్ మేకోవర్ కోసం ప్రయత్నిస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రయత్నాలు కూడా విఫలమవుతున్నాయని చెప్తున్నారు. రాబోవు రోజులలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాలి.

..........................

# నేటినుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..



**కాళేశ్వరం,మే 14 రిపబ్లిక్ న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హెూమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక %=ుజ% బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# హైదరాబాద్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం!



**మే 14 రిపబ్లిక్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత కొణిజేటి రోశయ్య స్మారకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిర్ణయించింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్ నగరంలోని లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న కూడలిలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించనున్నారు. తొమ్మిది అడుగుల ఎత్తు ఉండే ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు.జూలై 4వ తేదీన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా విశేష సేవలు అందించారు. ఆయన రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్





78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ -ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది. కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. "తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి" అని ఒకరు, "విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ" అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.




# ఓటీటీలోకి హిట్ 3..

యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

# లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్



ప్రముఖ నటుడు రామ్ చరణ్‌ను లండన్‌లో ప్రముఖ బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్ కలిశారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని అక్కడి ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్ కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బ్రిటిష్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా ఐదుసార్లు, కామన్వెల్త్ ఛాంపియన్‌గా నాలుగుసార్లు గెలిచిన బాక్సర్ జూలియస్ ఫ్రాన్సిస్ మంగళవారం రామ్ చరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాక్సింగ్ బెల్ట్‌ను తన భుజంపై వేయమని రామ్ చరణ్‌ను జూలియస్ కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని స్వయంగా చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చరణ్ సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకార, తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# వివాదంలో చిక్కుకున్న 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రం




ప్రముఖ తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్' వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది.

అయితే, ఈ చిత్రంలోని కిస్సా 47 పాట హిందువుల ఆస్తిక భావాలకు, తిరుమల శ్రీవారిని అవమానించేలా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సేలంకు చెందిన బీజేపీ లీగల్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిస్సా 47 పాటలో వాడిన 'గోవింద గోవింద' అనే పదాలు తిరుపతి ఏడుకొండలలో భక్తులు ఆరాధించే పవిత్ర స్వామికి సంబంధించినవని, పాటలో ఈ పదాలు ఉపయోగించడం హిందూ సంప్రదాయాన్ని దూషించే విధంగా ఉందని, భక్తి గీతాలలో ఉపయోగించే పవిత్రమైన పదాలకు అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వివాదంపై తాజాగా నటుడు సంతానం స్పందించారు. తాము ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా తీయలేదని ఆయన అన్నారు. అలా ఉంటే తమకు సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చి ఉండేది కాదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి అన్ని విధాలుగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది కనుక తాము సినిమాను ఎప్పుడెప్పుడు విడుదల చేద్దామా అని ఎదురు చూస్తున్నామని తెలిపారు. సెన్సార్ బోర్డు నిబంధనలకు అనుగుణంగానే సినిమాను రూపొందించామని, ఏ ఒక్కరి విషయంలోనూ తప్పుగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. తాము రోడ్డున పోయే ప్రతి ఒక్కరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆరోపణలు చేసే వారిని ఉద్దేశించి ఘాటుగా బదులిచ్చారు.

# బాలీవుడ్ లో కీర్తి సురేష్‌కి మరో బంపర్ ఆఫర్!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి %-%బేబీజాన్%-% తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది.

ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపత్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. %-%సెక్టార్ 36%-% ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు.ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం. మొత్తానికి అమ్మడికి తొలి సినిమాతో వైఫల్యం ఎదురైనా అవకాశాల పరంగా జోరందుకుంటుంది. ఇదే తరహాలో శ్రీలీల కూడా వరుస ఛాన్సులందుకుంటుంది.

తొలి సినిమా రిలీజ్ కు ముందే రెండు..మూడు ప్రాజెక్ట్ లు రెడీగా చేతిలో పెట్టుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా ఈ మధ్య కాలంలో సౌత్ భామలకు పెద్ద పీట వేస్తున్నారు. ట్యాలెంటెడ్ బ్యూటీలకు అవకాశాలు కల్పించడానికి ముందుకొస్తున్నారు. మునుపటి పరిస్థితికి పూర్తి భిన్నమైన సన్నివేశం బాలీవుడ్ మార్కెట్ లో కనిపిస్తోందిప్పుడు.

# 'కింగ్‌డమ్' విడుదల వాయిదా..




తిన్ననూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కింగ్‌డమ్'. తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మే 30వ తారీఖున విడుదల కావాల్సిన ఈ సినిమా జులైకు వాయిదా పడింది. ఈమేరకు ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. మే 30వ తేదీ నుంచి జులై 4కు 'కింగ్‌డమ్'ను వాయిదా వేసిన విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "మా 'కింగ్‌డమ్'ను మే 30వ తేదీకే తీసుకు రావాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రచారం చేయడం, ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేశాం. జులై 4న చిత్రాన్ని విడుదల చేస్తాం" అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేర్కొంది. థియేటర్లలోకి 'కింగ్‌డమ్' ఆలస్యంగా వచ్చినా అభిమానులతో పాటు ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన ఈ మూవీ స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. దాంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. విజయ్ సరసన హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు పంచిన శ్రీశైలం ప్రాజెక్టు భద్రతను కాపాడండి.

## - ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బొజ్జా విజ్ఞప్తి



**నంద్యాల మే 14( రిపబ్లిక్ న్యూస్) :** శ్రీశైలం ప్రాజెక్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఎంతో దోహదపడిందనీ, అత్యంత కీలకమైన ఈ శ్రీశైలం ప్రాజెక్టు ప్రమాదం అంచున వుండటానికి ఉభయ తెలుగు రాష్ట్రాల పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆరోపించారు.
సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 31 న సంగమేశ్వరంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో నిర్వహించే ప్రజా బహిరంగసభ విజయవంతానికై నంద్యాల జిల్లా మహానంది మండల పరిధిలోని పలు గ్రామాలలో బుధవారం ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు.
ఈ సందర్భంగా దశరథరామిరాడ్డి మాట్లాడుతూ..
2009 వ సంవత్సరంలో వచ్చిన భారీ వరదలకు శ్రీశైలం రిజర్వాయర్ ప్లంజ్ పూల్ దెబ్బతినిందని..రిజర్వాయర్ భద్రత కోసం తక్షణమే మరమ్మత్తులు చేపట్టి రిజర్వాయర్ ను కాపాడమని రాయలసీమ సాగునీటి సాధన సమితి గత పన్నెండు సంవత్సరాలుగా ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణిని అవలంబించారని విమర్శించారు. 2014 సంవత్సరంలో తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటినుంచి అటు తెలంగాణా పాలకులు మిషన్ భగీరథ, కాళేశ్వరం ల మీద దృష్టి పెడితే ఇటు ఆంధ్రప్రదేశ్ పాలకులు పోలవరం మీద దృష్టి పెట్టారే గానీ సమైక్య ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు పంచిన శ్రీశైలం ప్రాజెక్టు భద్రతను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని తీవ్రంగా విమర్శించారు. ప్రాజెక్టు భద్రత, నిర్వహణ, మరమ్మత్తులపై ఎప్పటికప్పుడు నీటిరంగ నిపుణులు నివేదికలు ఇస్తున్నప్పటికీ అందుకు కార్యాచరణ చేపట్టి నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. పోలవరం ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి అని గత ప్రభుత్వాలు, ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం మీదనే దృష్టి కేంద్రీకరించారు.. పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతినిందని అఘమేఘాల మీద విదేశీ నిపుణులతో పర్యవేక్షించి అందుకు తగ్గట్లుగా వేలాది కోట్ల రూపాయల నిధులను పోలవరం ప్రాజెక్టు కోసం కేటాయిచారు.. ఇదే శ్రద్ధ, చిత్తశుద్ధి శ్రీశైలం ప్రాజెక్టుపై ఎందుకు చూపలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకోసం, పూడిక నివారణ కోసం ప్రాజెక్టు ఎగువన సిద్దేశ్వరం అలుగు నిర్మించాలని గత తొమ్మిదేళ్ళ నుంచి సమితి ఆద్వర్యంలో అనేక ఉద్యమాలు చేస్తున్నా పాలకులలో చీమకుట్టినట్లుగానైనా స్పందన కనపరచడం లేదని ఘాటుగా విమర్శించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి గార్లు తక్షణమే శ్రీశైలం రిజర్వాయర్ భద్రత కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ప్రాజెక్టును కాపాడాలని బొజ్జా డిమాండ్ చేశారు.సిద్దేశ్వరం అలుగు కేవలం రాయలసీమకే కాదనీ ఈ అలుగు నిర్మాణం వలన శ్రీశైలం రిజర్వాయర్ లో పూడిక నివారించడం వలన ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకారణం.ద
.అంతేకాకుండా ఇటీవల విజయవాడను ముంచిన బుడమేరు వరదలలాంటివి కూడా నివారించవచ్చని పేర్కొన్నారు.కేవలం వేయి కోట్ల రూపాయలతో సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయడం వలన 60 టీఎంసీ ల నీరు నిల్వ చేయవచ్చనీ ..దీని వలన రాయలసీమ ప్రాంతానికి త్రాగు, లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. దీనికోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలను నిర్వహించిన నేపథ్యంలో తెలుగుదేశం, వైసిపి పార్టీలు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడుతామని ఎన్నికలలో ప్రజలను మభ్యపరచారే గానీ అధికారంలోకి వచ్చాక అలుగు నిర్మాణం పట్ల ఎటువంటి కార్యాచరణ చేపట్టకుండా ప్రజలను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడు నూతనంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాక శ్రీశైలం సందర్శనకు వచ్చిన చంద్రబాబునాయుడు గారికి ప్రజలు సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని కోరినప్పుడు అలుగు నిర్మాణంపై కమిటీ వేసి చర్యలు చేపడుతామని చెప్పారనీ..అయితే నెలలు గడుస్తున్నా ఆ ఊసే కనపడటం లేదని దుయ్యబట్టారు.
ఈ నేపథ్యంలో ప్రజలే ఉద్యమం లోకి వచ్చి సిద్దేశ్వరం అలుగు నిర్మాణంతో పాటు మన సాగునీటి హక్కులను కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 31 న సంగమేశ్వరంలో నిర్వహించే ప్రజా బహిరంగసభను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సంఘటితంగా కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బొల్లవరం, తమ్మడపల్లి, బుక్కాపురం, తిమ్మాపురం,అబ్బిపురం,పుట్టుపల్లి, అల్లినగరం, శ్రీ నగరం, మహానంది తదితర గ్రామాలలో ప్రజా బహిరంగసభకు సంబంధించి కరపత్రాలను, స్టిక్కర్ లను ఇంటింటికీ పంచారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# హొంగార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ఆదిక ప్రదాన్యత





**నంద్యాల క్రైం, మే 14,(రిపబ్లిక్ న్యూస్):** హొంగార్డ్ యూనిట్ ఇన్స్పెక్షన్ లో భాగంగా హొంగార్డ్ ల కవాతును పర్యవేక్షించి దర్బార్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు హొమ్ గార్డ్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ హొంగార్డ్ యూనిట్ల పరిశీలన నిమిత్తం నంద్యాల జిల్లాకు విచ్చేసి నేడు హొంగార్డ్ కవాతును పర్యవేక్షించి వారి వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించారు. కవాతు చక్కగా ప్రదర్శన చేసిన 60 మంది హొంగార్డులను అభినందించారు. అనంతరం హొంగార్డులకు దర్బార్ పెరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ హొంగార్డ్ సంక్షేమానికి జిల్లా ఎస్పీ గా ఎంతగానో కృషి చేస్తున్నారని మీ యొక్క సంక్షేమం కొరకు పోస్టల్ డిపార్ట్మెంట్ నందు నంద్యాల జిల్లాలోని ప్రతిఒక్క హొంగార్డ్ కు వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీకి సుమారు 3,95,000/-రూపాయలను అందజేయడం జరిగిందిని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ దూరలవాట్లకు దూర%శీ%గా వుండి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఏదైనా అనుకోని ప్రమాదం సంబవించినప్పుడు డ్రైవింగ్ లైసెన్సు వుండటం వల్లన వచ్చే ఉపయోగాలు, డ్రైవింగ్ లైసెన్సు లేకపోతే వచ్చే నస్టాలు తెలియచేసారు. అలాగే ప్రతి ఒక్కరు పి. ఎమ్.జి.జి.బి.వై, పి.ఏం.ఎస్.బి.వై పాలసీలు తప్పకుండా రిన్యూవల్ చేసుకోవాలి. హొంగార్డ్స్ పోలీసు వారితో సమానంగా ట్రాఫిక్ రెగ్యులేషన్, శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను ఆరికట్టడంలో పోలీసులకు వెన్నుదన్నుగా ఉంటున్నారని, హొంగార్డ్స్ రాష్ట్రములో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, పండుగలు, వి.ఐ.పి., వి.వి.ఐ.పి. పర్యటనలకు వచ్చు సందర్భములలో పోలీసులకు వారి యొక్క సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలియజేశారు. ఇదే విధంగా హొంగార్డ్స్ తమ సేవల్ని చిత్తశుద్ధితో నిర్వహించి నంద్యాల జిల్లా పోలీసు శాఖకి మంచి పేరు తేవాలని ఆశిస్తున్నానని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హొం గార్డ్స్ కు ప్రశంసా పత్రాలు కమాండెంట్ గారు అందించారు. ఈ కార్యక్రమంలో హొంగార్డ్ డిఎస్పి ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్, సురేష్ బాబు, ఆర్.ఎస్.ఐ ఉమామహేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# నేటి నుంచి రైతులకు సబ్సిడీతో జీలుగ విత్తనాలు

## - పచ్చిరొట్టె ఎరువులతో భూసారం

## - రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోండి



**మహానంది, మే 14, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది మండలంలో నేటి నుంచి పచ్చి రొట్టె విత్తనాలైన జీలుగ విత్తనాలను రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం బుక్కాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానంది మండలానికి 330 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను కేటాయించారన్నారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలన్నారు. అన్ని రైతు సేవ కేంద్రాల్లో సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బంది విత్తనాలు కావాల్సిన రైతులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. రైతు సోదరులు పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రైతులకు 50% సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందిస్తామని తెలిపారు. విత్తనాల క్వింటా పూర్తి ధర రూ. 12, 300 కాగా సబ్సిడీతో 6,150 కి అందిస్తామన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు 10 కిలోల చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాలు ఉన్న రైతుకు 50 కిలోలు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూసారం రోజు రోజుకూ తగ్గుతున్న ప్రస్తుత రోజుల్లో పచ్చిరొట్టె ఎరువులు అయినటువంటి జీలుగ ద్వారా భూసారం పెరిగే అవకాశం ఉందన్నారు. సేంద్రియ ఎరువుల కొరత అధికంగా ఉందని, రైతులు సేంద్రియ ఎరువుగా జీలుగను వాడటం ద్వారా భూసారం పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు.

**ప్రతి రైతు కౌలు కార్డులు పొందాలి**

మహానంది మండలంలో కౌలు పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు పొందాలని వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా అందించే అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం, పంటల బీమా, పండించిన పంటలకు కనీస మద్దతు ధర లాంటి పథకాలు పొందాలంటే తప్పనిసరిగా కౌలు కార్డులు ఉండాలని అన్నారు. రైతులు కౌలు కార్డుల కోసం రైతులు సాగు చేస్తున్న పొలానికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకం, జిరాక్స్ ఫోటోలతో వీఆర్వోలకు అందించి పొందవచ్చు అని సూచించారు.

# జిల్లా స్థాయి చదరంగం పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు: మన్విత్ నాయక్, శివ కార్తికేయ, రిషిత బాయ్, సాయి తేజస్

## - నిరంతర సాధన విజేతలుగా నిలుపుతుంది: డాక్టర్ రవి కృష్ణ




జిల్లాస్థాయి 11 సంవత్సరాల లోపు చదరంగం పోటీ విజేతలతో జిల్లా క్రీడా అధికారి నరసింహారాజు, జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ తదితరులు.

**నంద్యాల మే 14 (రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో సంజీవ నగర్ లో ఉన్న రామకృష్ణ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 11 సంవత్సరాల లోపు బాల బాలికలుకు జరిగిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేయడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, జిల్లా క్రీడా ప్రాదేశిక అధికారి నరసింహారాజు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడా అధికారి నరసింహా రాజు మాట్లాడుతూ గెలిచిన వారు తమ గెలుపు స్థానాన్ని నిలబెట్టుకోవడానికి, విజయం అందుకోని వారు తదుపరి పోటీలలో విజయాలు సాధించడానికి క్రీడా స్ఫూర్తితో కృషి చేయాలని కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కోచ్ ల పర్యవేక్షణలో నిత్య సాధన చేయడం ద్వారా క్రీడలలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.అంకితభావం, క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాలయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మునిశేఖర్, జిల్లా క్రీడాభారతి కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ ,జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ఆర్బిటర్ సుజాత పాల్గొన్నారు.

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నంద్యాల జిల్లా చదరంగం పోటీ విజేతలు:**

11 సంవత్సరాల లోపు ఓపెన్ విభాగంలో మొదటి స్థానం మన్విత్ నాయక్ ,రెండవ స్థానం శివ కార్తికేయ సాధించగా,బాలికల విభాగంలో మొదటి స్థానం రిషిత బాయి,రెండవ స్థానం సాయి తేజస్ విజేతలుగా నిలిచి ట్రోఫీలు అందుకున్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు
ఈ నెల 24 ,25 వ తేదీలలో నరసరావుపేటలో జరగబోవు రాష్ట్రస్థాయి 11 సంవత్సరాల లోపు ఓపెన్ మరియు బాలికల చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారు.

# టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులు

## -మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఘన స్వాగతం.

## - పాత గూటికి చేరుకున్న కొంగర కుటుంబ సభ్యులు





**నంద్యాల, మే 14, రిపబ్లిక్ న్యూస్ :** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. కొంగర అయ్యన్న ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కొంగర అయ్యన్న. రాజేష్. రవీంద్ర. శేఖర్. దానం. ఆంజనేయులు. సుంకన్న. నాగన్న. నాగశేషులు. చిట్టెన్న. అయ్యన్న. ఏసన్న. శేఖర్. లను బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొణిదేల బస్టాండ్ నుండి ఎస్సీ కాలనీ వరకు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ, భాజా భజంత్రీలతో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొణిదెల గ్రామంలోని మాలపేట. మాదిగపేటకు రెండు ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఎంపీ బైరెడ్డి శబరితో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా స్మశాన వాటిక ఇబ్బందిగా ఉందని ఉన్నతాధికారులతో చర్చించి స్మశాన వాటిక ఇబ్బందులు లేకుండా చూస్తానని చెప్పడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఇండ్లు కట్టుకోండి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు కట్టించుకోవడానికి అర్హత ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తామని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి. నాగుటూరు సుధాకర్ రెడ్డి. చల్ల వెంకట్రెడ్డి. లక్ష్మీ రెడ్డి. శేఖర్ రెడ్డి. తారేష్. ఏనుగుల మద్దిలేటి. కట్టుబడి శ్రీనివాసులు. పొతులపాడు శివానందరెడ్డి. చల్ల రామిరెడ్డి. కుర్వ శివన్న. తెలుగు శ్రీనివాసులు. మాల గోపాల్. గుట్టపాడు ఆంజనేయులు. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితురాలు లక్ష్మిదేవికి అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

**నంద్యాల, మే 14, రిపబ్లిక్ న్యూస్ ,:** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం షరీఫ్ నగర్ కు చెందిన కాశపోగు లక్ష్మిదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 5 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి బుధవారం అందజేశారు.
షరీఫ్ నగర్ లో ఇటీవల టీడీపీ నాయకుడు కాశపోగు సంజన్న దారుణ హత్యకు గురయ్యారు. దీంతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సంజన్న హత్య సమాచారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి తెచ్చి ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మృతుడు సంజన్న కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. ఈ చెక్కును మృతుడు సంజన్న భార్య, భాధితురాలు లక్ష్మిదేవికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తరుపున ఆమె తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ. 5 లక్షలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మృతుడు సంజన్న కుమారుడు కార్పొరేటర్ జయరాముడు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188, 9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com